840) ముఖారి

ప॥ అదివో కనుగొను మది యొకతె। యెదుటనె నెలకొనె నిది యొకతె॥

చ॥ తేటల మాటల తెరలదె కట్టీ। గాటుకకన్నుల కలికొకతె।
జూటరిచూపుల జొక్కులు చల్లీ। నీటుగర్వముల నెలతొకతె॥

చ॥ ముసిముసినవ్వుల మోపులుగట్టీ। రసికుడ నీపై రమణొకతె।
కొసరుల కుచముల గోటలు వెట్టీ। మిసమిస మెఱుగుల మెలుతొకతె॥

చ॥ కాయజకేలికి కందువ చెప్పీ। చాయలసన్నల సతి యొకతె।
యీయెడ శ్రీవేంకటేశ కూడి నిను। వోయని మెచ్చీ నొకతొకతె॥